# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | శనివారం 02-11-2024 | సంపుటి : 06 సంచిక : 38 పేజీలు : 8 వెల : రూ 3-00








## రెండు కుటుంబాల ఘర్షణలో ముగ్గురు మృతి

కాకినాడ,కాకినాడ జిల్లా కాజులూరు మండలం శలపాక గ్రామంలో రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో ముగ్గురు మృతి చెందారు. ఒక కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు పై మరొక కుటుంబం గురువారం రాత్రి విచక్షణరహితంగా కత్తులు తో దాడి చేసారు. పక్క పక్క నే ఉంటున్న రెండు కుటుంబాల మధ్య విభేదాలు వున్నాయి. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతులు రమేష్, చిన్ని, రాజు.

# ఒక్క అంగుళం భూమిని వదులుకోం

### సైనిక దళాన్ని బలోపేతం చేస్తున్నాం అత్యాధునిక సైనిక జబితాలో చేర్చుతున్నా : ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, నవంబర్ 1 (ఆర్ఎన్ఎ): భారత్-చైనా సరిహద్దులో బలగాల ఉపసంహరణ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతమున్న కేంద్ర ప్రభుత్వం దేశానికి సంబంధించిన ఒక్క అంగుళం భూమి విషయంలో కూడా రాజీపడబోమని ఆయన వ్యాఖ్యానించారు. "21వ శతాబ్దపు అవసరాలను దృష్టిలో ఉంచుకుని మనం మన సైన్యాలను, మన భద్రతా దళాలను ఆధునిక వనరులతో బలోపేతం చేసుకుంటున్నాం. ప్రపంచంలో అత్యాధునిక సైన్యాల జాబితాలో చేర్చుతున్నాం. ఈ ప్రయత్నాలకు ఆధారం రక్షణ రంగంలో స్వావలంబన" అని నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్‌లోని కచ్‌లో ఉన్న సర్ క్రీక్ ప్రాంతంలోని లక్కీ నాలా వద్ద బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, వైమానిక దళ సిబ్బందితో ఇవాళ (గురువారం) ఆయన దీపావళిని జరుపుకున్నారు. "నేడు అభివృద్ధి చెందిన దేశంగా అవతరించడమే లక్ష్యంగా వేగంగా ముందుకు సాగుతున్న వేళ మీరందరూ (సైనికులు) ఈ కలల రక్షకులు" అని మోదీ అన్నారు. కాగా తూర్పు లడఖ్ దగ్గర చైనా-భారత్ బలగాల ఉపసంహరణ ప్రక్రియ దాదాపు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా సరిహద్దు పర్యాటకం జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని, దీని గురించి పెద్దగా చర్చించలేదని మోదీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటిలాగానే ఈ సంవత్సరం కూడా దీపావళి పండగను సైనికుల మధ్య జరుపుకున్నారు. ఇందుకోసం ఆయన ఈ రోజు (గురువారం) గుజరాత్‌లోని కచ్‌లో సర్ క్రీక్‌లోని లక్కీ నాలా వద్ద బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సిబ్బందిని కలిశారు. ఆర్మీ యూనిఫాం ధరించి సైనికులతో గడిపారు. అక్కడున్న సైనికులకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సైనికులకు స్వీట్లు పంచిపెట్టారు.

# ఉచితంగా ఇసుక ఇస్తున్న ఎన్డీయే ప్రభుత్వం

నాసిరకం మద్యం అమ్మితే చర్యలు తప్పవు
మహిళలకు ఉచిత దీపంతో మేలు చేయాలన్న సంకల్పం
డబ్బులు కట్టకుండానే సిలిండర్ ఇచ్చేలా ఆలోచన చేస్తున్నాం
అమరావతిని పట్టాలకు ఎక్కించాం..విశాఖను ఆర్థిక రాజధాని చేస్తాం
ఉచిత దీపం పతకం ప్రారంభించిన సిఎం చంద్రబాబు





శ్రీకాకుళం,నవంబర్1(ఆర్ఎన్ఎ): ఉచితంగా ఇసుక ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం అని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ఇసుక విషయంలో అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్టు కింద అరెస్టు చేస్తామని కూడా హెచ్చరించారు.. మా హయాంలో నాసిరకం మద్యం ఉండదు. బెల్టు షాపులు ఉండవు. బెల్టు షాపులు పెడితే బెల్టు తీస్తానని కూడా హెచ్చరించారు. కనీవినీ ఎరుగని విజయాన్ని అందించిన ప్రజల కోసం అనునిత్యం కష్టడతాం అని అన్నారు. మహిళలు అన్ని వేళలా ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దీపం 2.0లో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈదుపురంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో సీఎం మాట్లాడారు. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలని చెప్పిన విషయం నాకు గుర్తుంది. గ్యాస్ సిలిండర్‌కు మీరు కట్టిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ అయ్యేలా చూస్తాం. సిలిండర్‌కు డబ్బు కట్టే పనిలేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. కట్టెల పొయ్యితో మహిళలు పడిన బాధలు నాకు తెలుసు. దీపం పథకం కింద సిలిండర్ ఇచ్చి మహిళల కష్టాలు తీర్చా. డ్వాక్రా సంఘాలకు మళ్లీ పూర్వ వైభవం తెస్తాం. మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మారుస్తాం అని అన్నారు. 64లక్షల మందికి పింఛను ఇస్తున్న ప్రభుత్వం మనదేనని గుర్తు చేశారు అన్ని రాష్ట్రాల కంటే మనమే ఎక్కువ పింఛను ఇస్తున్నాం అని అన్నారు.ఆర్థిక సమస్యలు ఉన్నా పథకాలు అమలు చేస్తున్నాం. ప్రభుత్వం వద్ద డబ్బు లేదు.. ప్రజలకు అండగా ఉండాలనే మనసుంది. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు అండగా ఉన్నాం. పింఛను మొత్తాన్ని 3 నెలలకు ఒకసారి కూడా తీసుకోవచ్చన్నారు.

## ఆర్థిక సలహా మండలి చైర్మెన్ బిబేక్ మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఆర్థిక సలహా మండలి చైర్మెన్ బిబేక్ దెబ్రోయ్ ఇవాళ కన్నుమూశారు. ఆయన వయసు 69 సంవత్సరాలు. పద్మశ్రీ అవార్డు గ్రహీత అయిన బిబేక్ దెబ్రోయ్.. గతంలో పుణెలోని గోఖలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటిక్స్ అండ్ ఎకనామిక్స్ కు ఛాన్సలర్‌గా చేశారు. ఉదర సంబంధిత వ్యాధి వల్ల ఇవాళ ఉదయం ఏడు గంటలకు బిబేక్ దెబ్రోయ్ మృతిచెందినట్లు ఢిల్లీ ఎయిమ్స్ డాక్టర్లు ప్రకటన జారీ చేశారు. బిబేక్ మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. ఆయనో గొప్ప పండితుడు అని పేర్కొన్నారు. ఆర్థికశాస్త్రం, చరిత్ర, సంస్కృతి, రాజకీయం, ఆధ్యాత్మికత లాంటి భిన్నమైన రంగాల్లో నిష్ణాతుడు అని తెలిపారు. ప్రజల శ్రేయస్సు కోసం ఆయన పనిచేశారని, ప్రాచీన సాహిత్యంపై వర్క్ చేశారని, దాన్ని నేటితరం యువతకు అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు.

# ముగిసిన లోకేశ్ అమెరికా పర్యటన

### పెట్టుబడులే లక్ష్యంగా ప్రముఖులతో చర్చలు ఎపికి తిరుగు ప్రయాణం



అమరావతి,నవంబర్1 : పెట్టుబడులే లక్ష్యంగా వారం రోజుల అమెరికా పర్యటన సాగించయిన మంత్రి నారా లోకేష్ పర్యటన ముగిసింది. ఆయన తిరిగి స్వరాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కు బయలుదేరారు. ఏపీలో పెట్టుబడులే లక్ష్యంగా ఆయన పర్యటన కొనసాగింది. వారం రోజుల్లో వివిధ సంస్థల ప్రతినిధులు, సీఈవోలు, ప్రెసిడెంట్స్ వైస్ ప్రెసిడెంట్‌లతో నారా లోకేష్ భేటీ అయ్యారు. అమెరికాలో ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలను నారా లోకేష్ వివరించారు. ఇందులో భాగంగా శాన్ ఫ్రాన్సిస్కో లోని ఇండియాస్పోరా , యుఎస్ ఇండియా ప్రతినిధుల సమావేశంలో నారా లోకేష్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అలాగే గూగుల్ హెడ్ క్వార్టర్స్‌ను సందర్శించి, సంస్థ సిఈవో, వైస్ ప్రెసిడెంట్లతో ఆయన సమావేశం అయ్యారు. విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ డాటా సెంటర్ ఏర్పాటు చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు. యువతలో నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ సిటీ కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ-గవర్నెన్స్, డిజిటల్ విద్యకు ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. గ్లోబల్ టెక్ హబ్‌గా మారబోతున్న ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరారు.అలాగే సేల్స్ ఫోర్స్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లలతో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. రాష్ట్రం స్టార్టప్, మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా అభివృద్ధి చెందుతోందని, ఏపీలో ఎఐ వర్సిటీ, డాటా సెంటర్లు రాబోతున్నాయని... పెట్టుబడులకు ఇదే సరైన సమయమని లోకేష్ వారికి వివరించారు. వారం రోజులుగా సంస్థల ప్రతినిధులు సీఈవోలు, వైస్ ప్రెసిడెంట్‌తో నారా లోకేష్ వరుస బేటీలు నిర్వహిస్తున్నారు. కాగా బ్రాండ్ ఏపీ రూపకల్పనకు మద్దతివ్వాలని, టెక్నాలజీ, తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులకు సహకరించాలని మంత్రి నారా లోకేశ్ ఆయా సంస్థల ప్రతినిదులను కోరారు. పెప్సికో మాజీ సీఈవో ఇంద్రానూయి, సేల్స్ ఫోర్స్ ఏఐ సీఈవో క్లారా షియాతో విడివిడిగా సమావేశమై చర్చలు జరిపారు. ఏపీలోని స్మార్ట్‌సిటీ ప్రాజెక్టుల్లో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పబ్లిక్ సేఫ్టీ, అర్బన్ ప్లానింగ్ వంటి రంగాల్లో భాగస్వామ్యం అందించే అవకాశాలను పరిశీలించాలని మంత్రి కోరారు. పర్యటనలో భాగంగా అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. 'చట్టాన్ని ఉల్లంఘించిన వారికి కచ్చితంగా సినిమా చూపిస్తాం. సందేహం లేదు.. త్వరలోనే రెడ్‌బుక్ మూడో చాప్టర్ కూడా తెరుస్తాం. యువగళం పాదయాత్రలో నన్ను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. రెడ్‌బుక్‌కు భయపడుతున్న జగన్.. గుడ్‌బుక్ తీసుకొస్తానంటున్నారు. బుక్‌లో ఏమి రాయాలో ఆయనకు అర్థం కావట్లేదు. గతంలో సోషల్‌మీడియాలో పోస్టు పెడితే కేసులు పెట్టి లుకౌట్ నోటీసులు ఇచ్చేవారు. నోటీసులకు భయపడకుండా ఎన్ఆర్ఐలు నిలబడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తాం. రాష్ట్రానికి పెట్టుబడులు కూడా తీసుకెళ్లాలి. సంక్షేమం అంటే ఏమిటో ఎన్టీఆర్ చూపించారు. ప్రపంచంలో తెలుగువారు తలెత్తుకొని తిరిగే పరిస్థితి తీసుకొచ్చారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ఎప్పుడూ ముందుంటాం.

## శాంతి భద్రతలను పరిరక్షణకు తోడ్పాటు ఇవ్వాలి

### పీసి కమిటీ సభ్యులకు నగర పోలీసుల సూచన

హైదరాబాద్,నవంబర్1 : శాంతి భద్రతలను పరిరక్షించడానికి, స్థానిక పోలీసులకు సహకరించాలని పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ కోరారు. హైదరాబాద్ ఖ్యాతిని కాపాడేందుకు పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యుల అవిశ్రాంత కృషిని కొనసాగించాలని కోరారు. పీస్ వెల్ఫేర్ కమిటీలో యువతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ నగరంలో శాంతిని నెలకొల్పటంలో పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కీలక రోల్ పోషిస్తున్నారని ఆనంద్ వ్యాఖ్యానించారు. శుక్రవారం బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నగరంలోని అన్ని జోన్‌ల నుంచి వచ్చిన సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీవీ ఆనంద్ చర్చించారు. ఇటీవల నగరంలో జరిగిన సున్నిత, మతపరమైన సమస్యలపై పరస్పరంగా చర్చించడానికి సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ముగింపు కార్యక్రమంలో పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. హైదరాబాద్ సిటీ పోలీసులకు మద్దతుగా ఉంటూ రాబోయే పండుగలను శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని కోరారు. సమాజంలోని సంఘ వ్యతిరేక కార్యకలాపాలు నిర్మూలించడానికి, ప్రజల్లో సామరస్య భావం, ఐక్యత నెలకొల్పే విధంగా కమ్యూనిటీ వర్క్‌షాప్‌లను నిర్వహిస్తామని కమిటీ ప్రతిజ్ఞ చేసింది. పీస్ వెల్ఫేర్ కమిటీ, పోలీసుల మధ్య సత్సంబంధాలు మెరుగుపరుచుకోవాలని అన్నారు, ఏదైనా శాంతి భద్రతల సమస్య వచ్చినప్పుడు ఈ పీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యుల ద్వారా సమస్యను సులువుగా పరిష్కరించవచ్చని తెలిపారు.

# మాది మంచి ప్రభుత్వమే..కానీ మెతక కాదు

ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే ఊరుకునేది లేదు
శాంతిభద్రతల విషయంలో రాజీపడేది లేదు
వైకాపా తీరును సహించే ప్రసక్తి లేదు
షర్మిల రక్షణ కోరితే తప్పకుండా అండగా ఉంటాం
ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ పోతాం
ఏలూరు జిల్లాలో ఉచిత దీపం పథకం
ప్రారంభించిన పవన్ కళ్యాణ్



ఏలూరు,నవంబర్1(ఆర్ఎన్ఎ): గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు సరిగా అమలు చేయలేదు.. కుటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేసి చూపుతోందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. దీపం పథకం కింద ఏడాదికి 2,684 కోట్లు, ఐదేళ్లకు13,425 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. దీపం ఉచిత సిలిండర్లు కోటి ఎనిమిది లక్షల మందికి ఇవ్వబోతున్నామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఏలూరు జిల్లా ద్వారక తిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీపం పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 14 ఏళ్ల క్రితం ఐఎస్ జగన్నాథపురం ఆలయానికి వచ్చాను.. ఇక్కడ స్వయంభుగా వెలసిన లక్ష్మీనరసింహ స్వామిని ఎప్పుడు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటానని చెప్పారు. లక్ష్మీ నరసింహస్వామి 14 ఏళ్ల పరీక్ష పెట్టాడు.. గతంలో ఎదురైన ఓటమితో జీవితం అంధకారం అయ్యింది.. అలాంటి సమయంలో జనసైనికులతో పాటు ధైర్యం ఇచ్చింది లక్ష్మీనరసింహస్వామి అని పవన్ కళ్యాణ్ అన్నారు. దీపం పథకం కేవలం వంటింట్లో వెలగడానికే కాదు.. పేదల ఆకలి తీర్చడానికి అని తెలిపారు. ఐఎస్ జగన్నాథపురం ఆలయానికి రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలన్నీ పక్కాగా అమలు చేస్తాం.. హామీలు అమలు చేయకపోతే జనసైనికుల ప్రేమ ఎంత బలంగా ఉంటుందో కోపం కూడా అంతే బలంగా ఉంటుందని చెప్పారు. పదవి వచ్చాక పదింతలు ఎక్కువగా కష్టపడే వ్యక్తిని అని అన్నారు. అభిమానులు సినిమా పేర్లు జపించడం కంటే భగవన్నామ స్మరణ చేస్తే ఇంకా బాగుంటుంది.. సినిమాలో ఒక సరదా మాత్రమే.. సినిమాలు ఉండాలని అన్నారు. వైసీపీ చేసిన తప్పుడు విధానాల వల్ల వ్యవస్థ పాడయింది.. వైసీపీ ఓడి 11 సీట్లు మిగిలినా వాళ్ళ నోళ్లు మూత పడటంలేదు.. వైసీపీ నేతలకు చింత చచ్చినా పులుపు చావలేదు. వైసీపీకి 11సీట్లువచ్చినావిమర్శలు మానలేదు. మూడు నెలలుగా వైసీపీ నేతలకు నోరు ఎక్కువైంది. ఇది మంచి ప్రభుత్వమే కానీ, మెత్తని ప్రభుత్వం కాదు. మీ కు యుద్ధమేకావా లనుకుంటే సిద్ధమే.. కానీ అభివృద్ధికి ఉపయోగపడే ఆడబిడ్డలకు ఆపద కలిగించినా, చాలా తీవ్రంగా పరిగణిస్తాం. నేరాలు పెరిగాయి, శిక్షలు తగ్గాయి. పోలీసులకు డిజిటల్ క్రైమ్ యాక్టు తీసుకురాబోతున్నాం' అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

# సంపాదకీయం

శనివారం 02-11-2024

## 2025 యుగాంతమా.......

మరో రెండు నెలల్లో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకబోతున్నామని ప్రపంచమంతా ఎదురుచూస్తుంటే.. రాబోయే ఏడాది భయంకరంగా ఉండబోతుందని జోస్యాలు చెబుతున్నాయ్. ఇవి, అలాంటి ఇలాంటి జోస్యాలు కాదు. ప్రపంచానికి జోస్యం పవరేంటో చెప్పిన బాబా వంగా, నోస్ట్రడమస్ ఊహించిన విషయాలు. ఖండాలను మసిచేసే యుద్ధాలు, భూమిని ముంచేసే ప్రకృతి విలయం, ఏలియన్స్‌తో సంబంధం, కొత్త శక్తిని కనుక్కోవడం.. ఇలా, 2025 సంవత్సరం మానవ చరిత్రలో సంచలన మార్పులను చూస్తుందట! యుగాంతానికి 2025 ఎంట్రీ పాయింట్ అవుతుందట50 ఏళ్ల క్రితమే భవిష్యత్తును ఊహించిన బాబా వంగ.. 450 ఏళ్లకు ముందే ప్రపంచ గమనాన్ని రాసిన నోస్ట్రడమస్.. ఇద్దరి కాలాలు వేరు, ఇద్దరు చెప్పిన అంచనాలూ వేరే? అయితే, 2025 గురించి మాత్రం ఈ ఇద్దరూ ఒకే విధంగా ఊహించారు. రాబోయే విలయం గురించి దాదాపు ఒకే అభిప్రాయాలు వెల్లడించారు. ఇదే ఇప్పుడు ప్రపంచాన్ని కలవరానికి గురిచేస్తోంది. “ఇలాంటి జోస్యాలు మామూలేలే” అని కొట్టిపారేయడానికి వీలు లేకుండా.. గతంలో వీళ్లు చెప్పిన చాలా విషయాలు కళ్లముందు నిజమై కనిపించాయి. అందుకే, వీళ్ల అంచనాలు కొత్త భయాలకు కారణం అవుతోంది. 2025 ఘోర కలిని చూపిస్తుందనే కంగారు పుడుతోంది. మానవులతో గ్రహాంతరవాసుల పరిచయం నుండి రష్యా అధ్యక్షుడి పుతిన్ ప్రపంచాన్ని ఏలతాడనీ.. మనిషి రహస్యమైన ఒక కొత్త ఎనర్జీని కనిపెడతాడని ఇందులో ఉన్నాయి. భారీ షాక్ ఇచ్చే విషయం ఏంటంటే.. బాబా వంగ, నోస్ట్రాడమస్.. ఇద్దరి ఊహల ప్రకారం, 2025లో యూరప్‌లో భయంకరైన యుద్ధం జరుగుతుంది. ఇది చాలా విధ్వంసానికి కారణం అవుతుందని ఈ జోస్యులు అంచనా వేశారు.బాబా వంగ బతికున్న కాలంలో రచయిత వాలెంటిన్ సిడోరోవ్‌కి ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో పుతిన్ ‘కీర్తి’ గురించి చెప్పింది. అతన్ని తాకడం ఎవరి వల్లా కాదని చెప్పింది. ఆమే మాటల్లోనే వింటే.. ‘అన్నీ మంచులాగా కరిగిపోతాయి, ఒక్కటి మాత్రమే ఎవ్వరూ తాకలేరు– అది వ్లాదిమిర్ కీర్తి. రష్యా కీర్తి. అన్నింటినీ రష్యా తన మార్గం నుండి అడ్డు తొలగిస్తుంది. అది ఒక్కటే నిలబడుతుంది. చివరికి, ప్రపంచానికి ప్రభువు అవుతుంది’. ఇదీ, బాబా వంగ చెప్పిన జోస్యం. దీన్ని బట్టి, పుతిన్ నాయకత్వంలో రష్యా.. భవిష్యత్తులో ఎన్ని సవాళ్లు ఎదుర్కున్నప్పటికీ? ప్రపంచ ఆధిపత్య శక్తిగా అవతరిస్తుందని అనుమానం వస్తుంది. అలాగే, ఉక్రెయిన్–రష్యా యుద్ధంపై నోస్ట్రడమస్ అంచనా ప్రకారం.. ఈ రెండు దేశాల మధ్య ఈ యుద్ధం ముగిసి, రెండో సారి యుద్ధం జరుగుతుందనీ.. 2025లో జరిగే ఈ యుద్ధం అత్యంత భయంకరంగా ఉంటుందని అంచనా వేశాడు. వీళ్లద్దరూ చెప్పిన జోస్యంలో నిజం ఎంతనేది అటుంచితే.. ప్రస్తుతం, అమెరికా, రష్యాల మధ్య ఆధిపత్య పోరు పీక్స్‌లో ఉంది. సెప్టెంబర్ 12న పుతిన్ చేసిన ప్రకటన ప్రకారం, పాశ్చాత్య దేశాలు ఉక్రెయిన్‌కు ఇచ్చిన ఆయుధాలు రష్యా లోపల ప్రయోగిస్తే అది భయానక యుద్ధానికి దారి తీస్తుందని చెప్పారు. దానికి నాటో దేశాలు, అమెరికా, యూరప్ కంట్రీలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని గట్టి వార్నింగ్ ఇచ్చారు.ఇక, ఐరోపాలో యుద్ధం గురించి బాబా వంగ అంచనాతో పాటు, 2043 నాటికి యూరప్ ముస్లింల పాలనలోకి వస్తుందని.. 2076 నాటికి ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజం తిరిగి వస్తుందని అంచనా వేశారు. అంటే, కమ్యూనిస్ట్ కంట్రీలుగా ఉన్న రష్యా, చైనాలు ప్రపంచాన్ని ఏలతాయనే అనుమానాలకు ఇది బలం చేకూరుస్తుంది. బాబా వంగ, 2025లో ఐరోపాలో క్రూరమైన యుద్ధాలు జరుగుతాయని హెచ్చరించింది. ఇదే విషయాన్ని, నోస్ట్రడమస్‌గా పాపులర్ అయిన, 16వ శతాబ్దానికి చెందిన మిచెల్ డి నోస్ట్రెడామ్ కూడా చెప్పాడు. ఐరోపా భూభాగాలు క్రూరమైన యుద్ధాల్లో పాల్గొంటాయని హెచ్చరించాడు. ఇది భారీ విధ్వంసం, భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని కలిగిస్తుందని అంచనా వేశాడు. అయితే, పుతిన్ ప్రారంభించిన ఉక్రెయిన్ యుద్ధం ఈ అంచనాలను నిజం చేస్తున్నట్లు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక, నోస్ట్రడమస్ చెప్పిన విషయాల్లో.. “పురాతన ప్లేగు శత్రువుల కంటే ఘోరంగా నష్టాన్ని కలిగిస్తుందని” కూడా చెప్పాడు. ఇది బ్రెజిల్‌లో అగ్నిపర్వతాల బూడిత, భారీ వరదలతో సహా ఇతర విపత్తులను సూచిస్తుంది. అలాగే, 2043 నాటికి యూరప్ ముస్లీంల వశం అవుతుందనే ఊహకు, బలం చేకూరుస్తూ.. ఇరాన్‌తో పాటు ఇస్లామిక్ దేశాలు మిడిల్ ఈస్ట్ యుద్ధంలో భాగంగా యూరప్‌కు వార్నింగ్‌లు ఇస్తూనే ఉన్నాయి.బాబా వంగ ప్రవచనాల ప్రకారం, 2025లో భూమి పైకి గ్రహాంతర జీవులు రాబోతున్నారట. ఇది, ప్రపంచంలో కొత్త యుగానికి దారి తీస్తుందనీ? ఈ గ్రహాంతరవాసులు తమ ఉనికిని మానవాళికి తెలియజేస్తారని బాబా వంగ అంచనా వేసింది. ఇది, విశ్వంలో మనిషి స్థానాన్ని పూర్తిగా మారుస్తుందని చెప్పింది. అయితే, గ్రహాంతర జీవులతో మానవుల మొదటి ఎన్‌కౌంటర్ చాలా విచిత్రమైన పరిస్థితులలో జరుగుతుందని తెలిపింది. టెలీపతిలో ఇదొక పెద్ద పురోగతికి కారణం అవుతుందని అంచనా వేసింది. ఈ దశ మైండ్–టు–మైండ్ కమ్యూనియేషన్ టెక్నిక్‌ను పరిపూర్ణం చేసే అవకాశం ఉంది. గ్రహాంతర వాసులు ఏ ఉద్దేశాలతో భూమి పైకి వచ్చినప్పటకీ? 2025లో వారి రాక చరిత్రలో కీలక ఘట్టం అవుతుంది. ఇది మనిషి జాతులపై ఉన్న అభిప్రాయాలను మారుస్తుంది. విశ్వాన్ని మనిషి అర్థం చేసుకున్నదాని కంటే భిన్నంగా తర్వాతి పరిణామాలు కళ్లు తెరిపిస్తాయని ఈ అంచనాల ద్వారా అర్థమవుతుంది. నిజానికి, గ్రహాంతర జీవులను ఎదుర్కొనే ఈ అవకాశం చాలా కాలంగా మనిషి ఎదురు చూస్తోంది. ఇది అంతర్జాతీయంగా ఎప్పుడూ చర్చల్లో నానుతూనే ఉంది. ఈ దశలో, బాబా వంగ అంచనా ఖచ్చితమైనదని రుజువు చేయడానికి ఇప్పటికే చాలా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.బాబా వంగ చెప్పిన గ్రహాంతరవాసుల అంచనాకు బలం చేకూరుస్తూ.. “లివింగ్ నోస్ట్రాడమస్” గా పేరున్న 37 ఏళ్ల, అథోస్ సలోమ్ కూడా ఇదే విషయాన్ని డైలీ స్టార్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించాడు. 2028లో మానవులు తమ మధ్య జీవిస్తున్న గ్రహాంతర జీవుల ఉనికిని గుర్తిస్తారని చెప్పాడు. దీనికి తగ్గట్లే? ఆధునిక ప్రపంచంలో ప్రస్తుతం జరుగుతున్న శాస్త్రవేత్తల పరిశోధనలు ఈ అంచనాలకు దగ్గరగా కనిపిస్తున్నాయి.

# నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఇందిరమ్మ

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు: మురళీ కృష్ణ



విభారే న్యూస్. నవంబర్ 1. కర్నూల్ ప్రతినిధి శ్రీమతి ఇందిరా గాంధీ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపారని భారత తొలి మహిళా ప్రధాన మంత్రి, ప్రపంచ ఉక్కుమహిళగా పేరుగాంచిన భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలో ప్రతి ఇల్లూ ఆనందంగా ఉండేదని నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిందని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి మాజీ సభ్యులు పి మురళీకృష్ణ ఆమె సేవలను కొనియాడారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన శ్రీమతి ఇందిరా గాంధీ గ 40 వ వర్ధంతి మరియు భారత తొలి ఉప ప్రధాని ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 149 వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటములకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పి మురళీకృష్ణ మాట్లాడుతూ శ్రీమతి ఇందిరా గాంధీ గారి పాలనలో దేశంలో ప్రజలు ఎంతో సుఖ సంతోషాలతో జీవించారని ఆమె గరీబీ హటావో, బ్యాంకుల జాతీయకరణ, రాజ భరణాల రద్దు, అంటరానితన నిర్మూలన మొదలగు ఎన్నో సాహసోపేత నిర్ణయాలను అమలు పరిచి దేశ ప్రజలను కంటికి రెప్పలా కాపాడిందని ఎన్నో జాతీయ సంస్థలు స్థాపించిందని, నేడు మోడీ ప్రభుత్వంలో దేశప్రజలు పెరిగిన నిత్యావసర ధరలు, వంటగ్యాస్, పెట్రోల్ ధరలతో దేశ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దేశంలో హత్యలు, అత్యాచారాల నియంత్రణలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నాడు శ్రీమతి ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించిందని, నేడు ప్రధాని మోదీగారు ప్రభుత్వరంగ సంస్థలను అంబానీ అదానీలకు ప్రైవేట్ పరం చేసి పేదల జీవితాల్లో చీకట్లు నింపుతున్నాడని విమర్శించారు. అలాగే భారత మొదటి ఉపప్రధాని, మొదటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య సమరయోధుడుగా, 1931 సంవత్సరంలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహా సభకు అధ్యక్షత వహించారని, సాహసోపేత నిర్ణయాలతో ఐదువందలకు పైగా స్వదేశీ సంస్థానాలను విలీనం చేసి స్వతంత్ర భారతావనిని ఏకం చేసిన ధీశాలి సర్దార్ వల్లభాయి పటేల్ గారని ఆయన పుట్టిన రోజును జాతీయ ఐక్యతాదినం గా జరుపుకుంటున్నామని మురళీ కృష్ణ గారు తెలియ జేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు మాట్లాడుతూ శ్రీమతి ఇందిరా గారి పాలన స్వర్ణ యుగంగా చరిత్రలో నిలిచిపోతుందని దేశంలోని పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి నిరుపేదలకు భూములు, ఇల్లు ఇచ్చిన ఘనత శ్రీమతి ఇందిరా గాంధీ దేనని రాధాకృష్ణ ఆమె చేసిన సేవలను కొనియాడారు. అనంతరం స్థానిక రాజ విహార్ సెంటర్ నందలి శ్రీమతి ఇందిరా గాంధీ కాంస్య విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర బాబు, వివిధ పదవులలో కొనసాగిన కాంగ్రెస్ నాయకులు ఎస్సీ బజారన్న, బి బతుకన్న, షేక్ రియాజుద్దీన్, సయ్యద్ నవీద్, కె సత్యనారాయణ గుప్త, ఎస్ ప్రమీల, ఏ వెంకట సుజాత, షేక్ ఖాజా హుస్సేన్, డివి సాంబశివుడు, డబ్ల్యూ సత్యరాజు, ఎం శివానంద్, ఈ లాజరస్, అమనుల్లా, నాగశేషయ్య, అబ్దుల్ హై, సయ్యద్ ముషీద్ పీర్ ఖాద్రి, ఎన్ సుంకన్న, బి సుబ్రహ్మణ్యం, ఆర్ ప్రతాఫ్, పసుపల ప్రతాపరెడ్డి, జోసెఫ్ నోయల్, మిన్నెల్ల హుస్సేన్, రమేష్, కేశవరెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ లో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు





విభారె న్యూస్ నవంబర్ 01 ఆళ్ళగడ్డ ప్రతినిధి :– ఆళ్లగడ్డ పట్టణంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఆవోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శుక్రవారం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సోదరులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ మద్రాసు రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలుగు ప్రజలు పడిన అవమానాలు చూసి భరించలేని పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగంతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. ఆయన ప్రాణం త్యాగం వల్లే మనకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని నేడు మనం ఈ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అనుభవిస్తున్నామన్నారు. అనంతరం ఆవోపా అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, వాసవి యువజన సంఘం నాయకులు గుండా రవికుమార్, వాసవి సేవాదళ్ అధ్యక్షులు పలుకూరు సురేష్ తదితరులు మాట్లాడుతూ అహింస మార్గంలోనే పొట్టి శ్రీరాములు మనకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టారన్నారు. ఆయన చూపిన అహింసా మార్గాన్ని, దేశభక్తిని, పట్టుదలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ భాష ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలువాలచరణ్, నిరంజన్ శభరీష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఆళ్లగడ్డలో దీపం పథకం 2.0 ను ప్రారంభించిన ఎమ్మెల్యే






విభారె న్యూస్ నవంబర్ 01 ఆళ్లగడ్డ ప్రతినిధి :– ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆళ్లగడ్డను అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. పటంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన దీపం పథకం ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దీపం పథకం 2.0 కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేస్తూ వస్తున్నామన్నారు. గతంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం ఎన్నో హామీలు ఇచ్చిందని నమ్మి ఒక ఛాన్స్ ఇచ్చినందుకు మనల్ని రోడ్డుపాలు చేశారన్నారు. పెన్షన్ పథకం పెంచి ఒకటవ తేదీన పెన్షన్ దారులకు చేతిలో పెట్టేలా చేసి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందిందన్నారు. కానీ వైసీపీ నాయకులు చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడం కోసం నెరవేర్చలేని హామీలు ఇచ్చారని అవహేళన చేస్తున్నారన్నారు.ముందుగా వైసిపి నాయకులకే ఈ దీపం పథకం ద్వారా సిలిండర్లు అందజేయాలని ఎమ్మెల్యే అఖిలప్రియ అన్నారు.ఐదు సంవత్సరాల కాలంలో రూ. 13 వేల కోట్లు ఈ దీపం పథకం కింద కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ఆర్థిక వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కొంటున్న కూడా వచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉన్నామన్నారు. ఈ పథకం కింద 18 కోట్ల 53 లక్షల రూపాయలను ప్రతి ఏటా ఆళ్లగడ్డకు ఖర్చు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకొని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెచ్.పీ గ్యాస్, ఇండియన్ గ్యాస్, విసిపిఎల్ గ్యాస్ ద్వారా సిలిండర్లను అందజేయడం జరుగుతుందన్నారు.విదేశాల నుండి పరిశ్రమలు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు అటు సీఎం చంద్రబాబు ఇటు ఐటి మంత్రి లోకేష్ ఎంతో కష్టపడుతున్నారన్నారు. నా తల్లి శోభా నాగిరెడ్డి పుట్టినరోజు నాడే ఆళ్లగడ్డలో ఓ నూతన పరిశ్రమను మొదలు పెట్టబోతున్నామన్నారు.ఈ పరిశ్రమ ద్వారా 2000 వేల మంది మహిళలకు ఉద్యోగాలు ఇవ్వబోతున్నామన్నారు.డిసెంబర్ 1600 మంది మహిళలకు ట్రైనింగ్ ఇవ్వబోతున్నామని,ట్రైనింగ్ అయ్యే ఖర్చు కూడా మేమే భరిస్తామన్నారు. మహిళల అభివృద్ధి చెందేందుకు ఈ పరిశ్రమ ద్వారా రూ. 15 వేలు వేతనాన్ని ఇవ్వబోతున్నామన్నారు. మహిళలను చిన్నచూపు చూసే ప్రతి ఒక్కరికి మహిళా అంటే ఏంటో అర్థమయ్యేలా చేద్దామన్నారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తిలకించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నాయిబ్ రసూల్, తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ బాషా, జనసేన నాయకులు మైలేరి మల్లయ్య, బిజెపి ఇంచార్జ్ బోరెడ్డి లక్ష్మిరెడ్డి, టిడిపి నాయకులు శేఖర్ రెడ్డి, డాక్టర్ రాంగోపాల్ రెడ్డి, గ్యాస్ ప్రతినిధులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఉచిత గ్యాస్ కు బుక్కాపురంలో సంబరాలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 01 మహానంది మండలం బుక్రాపురం గ్రామంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న మహిళలు.. సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించడం జరిగింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రతి రేషన్ కార్డు ఉన్న కుటుంబానికి మూడు సిలిండర్ల ఉచిత పథకాన్ని శుక్రవారం ప్రారంభించడంతో బుక్కాపురం గ్రామంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ



తిరుమల, నవంబర్ 1 : ఏడుకొండలస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టీబీసీ గెస్ట్‌హౌస్ వరకు భక్తులు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 63,987 మంది భక్తులు దర్శించుకోగా 20,902 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా సమర్పించుకున్న కానుకల ద్వారా శ్రీవారికి రూ. 2.66 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

### ఒంగోలులో ప్రారంభించిన మంత్రి డోలా

ఒంగోలు,నవంబర్1 : రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఒంగోలులో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి , ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, కలెక్టర్ తమీమ్ అన్సారియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. దీపం పథకం కింద రాష్ట్రంలో కోటి 43 లక్షల మంది మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. దీని కోసం సబ్సిడీ కింద ప్రకాశం జిల్లాలో మహిళలకు రూ.41 కోట్లు చెల్లిస్తున్నామని తెలిపారు. సిలిండర్ బుక్ చేసుకున్న 48 గంటల్లో రాయితీ సొమ్ము లబ్దిదారుల ఖాతాలో జమవుతుందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లపై వైసీపీ దుష్ప్రచారం సిగ్గుచేటని మండిపడ్డారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మంత్రి బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు సాగుతోందన్నారు. గత ప్రభుత్వం కంటే సంక్షేమ పథకాలు బాగా చేసి చూపిస్తున్నామన్నారు. డబ్బు దోచుకుని, దాచుకునే నేతల్లా మనం చేయడం లేదన్నారు.

# కుటుంబకథా చిత్రంలో క్లైమాక్స్ ఏంటీ



విజయవాడ, నవంబర్ 1, వైఎస్ కుటుంబకథా ఆస్తుల చిత్రంలో రోజుకో విచిత్రం వెలుగుచూస్తోంది. ఇదో డైలీ సీరియల్ లా మారింది. ఎవరి వెర్షన్ వారిదే అన్నట్లుగా సీన్ టూ సీన్ నడుస్తోంది. ఎవరి యాంగిల్ లో చూస్తే వారిదే కరెక్ట్ అనిపించేలా హైడ్రామా రక్తి కడుతోంది. ఇది కచ్చితంగా కుటుంబ వ్యవహారమే అని అనుకోవడానికి వీలు లేకుండా బహిరంగ లేఖలు రిలీజ్ చేసుకోవడం పొలిటికల్ గా ఆసక్తికరంగా మారింది. చివరకు జగన్, షర్మిల తల్లి విజయమ్మ కూడా లేఖ ద్వారా తన వెర్షన్ వెల్లడించారు. తన కూతురి వైపే మొగ్గు చూపారు. జగన్-షర్మిల ఆస్తి పంపకాల మ్యాటర్ కథ క్లైమాక్స్ కు చేరుతుందా.. అంటే ముమ్మాటికీ కాదన్న సమాధానమే వస్తోంది. ఎందుకంటే ఇందులో ట్విస్టులు మామూలుగా లేవు. ఒకరిని మించి మరొకరు కౌంటర్లు విసురుకుంటున్నారు. ఆస్తిలో ఇవ్వాల్సినవి ఎప్పుడో ఇచ్చేశానని జగన్ అంటుంటే.. వైఎస్సార్ చెప్పినట్లు ఎక్కడ ఇచ్చారన్నది షర్మిల లా పాయింట్. అంతే అక్కడి నుంచి కథ ముందుకు అస్సలు సాగడం లేదు. మధ్యలో లేఖలతో డైలాగ్ వార్ లు కూడా నడుస్తున్నాయి. సొంతంగా సంపాదించుకున్నది ఎందుకివ్వాలి, ఎందుకు ఇవ్వకూడదు అన్న లా పాయింట్ల చుట్టూ పంపకాల వ్యవహారం హాట్ డిబేట్ గా మారిపోయింది.ఇక లాభం లేదు విజయమ్మ రంగంలోకి దిగాల్సిందే.. ఇద్దరు బిడ్డల మధ్య ఆస్తి తగాదా తెంపాల్సిందే అని వైఎస్ కుటుంబానికి సన్నిహితంగా ఉన్న వారంతగా ఒక్కొక్కరుగా బయటికొచ్చి ఇప్పటికే మాట్లాడారు. దీంతో ఫైనల్ గా విజయమ్మ తెరపైకి వచ్చారు. ఇద్దరు బిడ్డల ఆస్తి తగాదాకు ఫుల్ స్టాప్ పెడుదామని లేఖ ద్వారా ప్రయత్నమైతే చేశారు గానీ అది మరింత అగ్గి రాజుకునేలా మారిపోయింది. ఇంతకీ విజయమ్మ ఏమన్నారంటే.. జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే చాలా బాధేస్తోందని, జరగకూడనివన్నీ తన కళ్ల ముందే జరిగిపోతున్నాయన్నారు. వైఎస్ కుటుంబాన్ని ఆదరించే వారు ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడుతున్నారని, అబద్ధాల పరంపర కంటిన్యూ కాకూడదని, ఈ ఘటనలు తన పిల్లలిద్దరికే కాదు.. రాష్ట్రానికీ మంచిది కాదంటూ లేఖ ద్వారా వివరించే ప్రయత్నం చేసుకొచ్చారు.వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి మాట్లాడుతున్నది.. వాళ్లు ప్రేమించే వైఎస్ఆర్ గురించేనని మరిచారని, తీస్తున్నది ఆయన కుటుంబ పరువు అనే స్పృహ లేకుండా.. ఎన్నో అసత్యాలు చెప్పారన్నారు. వైఎస్ బతికి ఉండగానే ఆస్తులు పంచేశారని అన్నారని, అది అవాస్తవమని చెప్పారు విజయమ్మ. విజయసాయి రెడ్డి ఆడిటర్గా ఉన్నారు కాబట్టి ఆయనకు అన్నీ తెలుసని కూడా చెప్పారు. వైవీ సుబ్బారెడ్డి ఈ ఇంటి బంధువుగా ఎంవోయూపై సాక్షి సంతకం చేశారని, అయినా.. మీడియాలో అవాస్తవాలు మాట్లాడటం చాలా బాధ కలిగించిందన్నారు. ఫైనల్ గా విజయమ్మ తేల్చిన విషయం ఏంటంటే.. రాజశేఖర్ రెడ్డి మాట ప్రకారం.. ఆస్తులు కూడా ఇద్దరికీ సమానమని, ఇదే నిజమన్నారు. అంతే కాదు.. ఆస్తులు వృద్ధిలోకి తేవడంలో జగన్ కష్టం ఉందని, కానీ అన్ని ఆస్తులూ కుటుంబ ఆస్తులే అన్నది కూడా నిజమన్నారు. ఫైనల్ గా షర్మిల పాలిటిక్స్‌లో జగన్ చెప్పినట్లు చేసిందని, జగన్ కోసం నిస్వార్థంగా కష్టపడిందని, అధికారంలో రావడానికి ఆమె కృషి ఎంతో ఉందని చెప్పడం ద్వారా పాపకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోనని క్లారిటీ ఇచ్చుకున్నారు.కాబట్టి విజయమ్మ తన స్టాండ్ ఏంటో చెప్పేశారు. ఆస్తి పంపకాల విషయంలో షర్మిలవైపే నిలిచారు. ఇప్పటికే జగన్ కు విజయమ్మ దూరంగా ఉంటున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఇద్దరి మధ్య రావొద్దనుకుని అమెరికాకే పరిమితం అయ్యారు. కాబట్టి ఇప్పుడు విజయమ్మ మధ్యవర్తిగా తాను చెప్పాల్సినవి చెప్పారు. అయితే ఇద్దరూ తల్లి మాట వినేటట్లు ఉంటే ఈ గొడవ రచ్చకెందుకు ఎక్కుతుంది. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది. విజయమ్మ మాట వినేదే లేదని జగన్ వర్గం అంటున్న మాట. అందుకే విజయమ్మ లేఖపై వైసీపీ ఎక్స్ వేదికగా స్ట్రాంగ్ కౌంటర్ లెటర్ కూడా రిలీజ్ చేసింది. అందులో ఏం చెప్పారంటే.. వైఎస్సార్ సతీమణిగా, మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి తల్లిగా విజయమ్మగారిని తాము గౌరవిస్తామని, అయితే ఆమె విడుదల చేసిన బహిరంగ లేఖ ద్వారా ఆమె షర్మిల ఒత్తిడికి లొంగిపోయారని అర్థమవుతోందని రాసుకొచ్చారు.అంతే కాదు.. విజయమ్మ రాసిన లేఖలో జగన్ బెయిల్ రద్దు కుట్రను ప్రస్తావించకపోవడం చూస్తుంటే ఇది వివాదాన్ని మరింత పెంచేందుకు చేస్తున్న ప్రయత్నంగానే కనిపిస్తోందని వైసీపీ అంటోంది. ఇది ముమ్మాటికీ చంద్రబాబుకు మేలు చేయడమే అని, విజయమ్మగారికి ధర్మమేనా.. అంటూ ప్రశ్నిస్తోంది జగన్ వర్గం. ఇద్దరు బిడ్డల మధ్య తటస్థంగా ఉండాల్సింది పోయి ఆమె ఇలా పక్షపాతంగా వ్యవహరించడం బాధాకరమని, విజయమ్మ వ్యవహారంతో వైఎస్సార్ అభిమానులు కలత చెందుతున్నారంటూ రాసుకొచ్చారు. సో అదీ మ్యాటర్. అంటే ఈ ఎపిసోడ్ ఇంకా కంటిన్యూ అవుతుందని, లెక్కలు తేలే వరకు ముగిసేది కాదన్న విషయమే ఏపీలో అందరికీ అర్థమవుతున్న విషయం.వైసీపీ అలా కౌంటర్ లెటర్ రిలీజ్ చేసిందో లేదో.. ఇలా షర్మిల కూడా మరోసారి రంగంలోకి దిగారు. జగన్ బెయిల్ రద్దు చేసేందుకు కుట్ర అనడం ఈ శతాబ్దపు పెద్ద జోక్ అని అన్నారు. ఈడీ అటాచ్ చేసింది షేర్లను కాదు.. 32 కోట్లు విలువ చేసే కంపెనీ స్థిరాస్తి మాత్రమే అని గుర్తు చేస్తున్నారు. స్టేటస్ కో ఉన్నది షేర్స్ మీద కాదని, గతంలో కూడా ఎన్నో కంపెనీల ఆస్తులను ఈడీ అటాచ్ చేసినప్పటికీ.. వాటి షేర్లు.. స్టాక్ మార్కెట్ లో ట్రేడింగ్, ట్రాన్స్ ఫర్లను మాత్రం ఆపలేదంటున్నారు. 2019లో షర్మిలకు 100 శాతం వాటాలు బదలాయిస్తామని స్పష్టంగా పేర్కొంటూ ఓూజ మీద సంతకం చేసినప్పుడు బెయిల్ రద్దు అవుతుందని తెలియదా అని మరోసారి ప్రశ్నించారు.అంతే కాదు మరో ఎగ్జాంపుల్ ఇచ్చారు. 2021లో క్లాసిక్ రియాలిటీ, సండూర్ పవర్ కి చెందిన, సరస్వతి షేర్లను 42 కోట్లకు అమ్మ విజయమ్మకు ఎలా అమ్మారని ప్రశ్నిస్తున్నారు. షేర్స్ ట్రాన్స్ ఫర్ కి, బెయిల్ రద్దుకు సంబంధం లేదని తెలుసు కాబట్టే అలా చేశారని, ఇప్పుడు మాత్రం రాజకీయాలు చేస్తున్నారంటూ కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారు. సో ఏ లెక్కన చూసినా ఈ ఆస్తి వివాదం ఇప్పట్లో సద్దుమణిగేలా కనిపించడం లేదు. వైఎస్సార్ చెప్పారు కాబట్టి వాటాలు వదులుకోబోనని షర్మిల అంటున్నారు. ఇవ్వాల్సినవి ఇచ్చేశాను, ఇక ఇచ్చేదేమీ లేదని జగన్ అంటున్నారు. మ్యాటర్ ఇక కోర్టులే తేల్చాలి.

# సేఫ్ జోన్ కోసం విడుదల రజనీ పాట్లు

గుంటూరు, నవంబర్ 1, వైసీపీని వీడే ఆలోచనలో ఆ మాజీ మంత్రి. ఈ మధ్య జంప్ అయిన నేతలతో లాభియింగ్.. ఎంట్రీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వని ఆ పార్టీ అధినేత. బాబు గారి శిష్యురాలిని అని చెప్పుకున్నారు. ఆయన నాటిన మొక్కను అని గర్వంగా గర్జించారు. తర్వాత జగనన్న ఆదరించిన ఆడపడుచునని సంబరపడిపోయారు. ఐదేళ్లు అధికార పార్టీలో వెలిగిపోయి బీసీ మహిళ నేతగా, మంత్రిగా పార్టీలో ప్రభుత్వంలో ప్రాధాన్యం దక్కించుకుని తన దారి తాను వెతుక్కుంటున్నారట ఆ మాజీ మంత్రి. తగిన గుర్తింపు ఇచ్చిన జగన్‌కు పార్టీకి షాక్ ఇచ్చేందుకు రెడీ అయ్యారట. జనసేనలో చేరేందుకు ప్రయత్నిస్తున్నారట మాజీ మంత్రి చిలకలూరు మాజీ ఎమ్మెల్యే విడుదల రజని.ఇప్పుడు ఫ్యాన్ పార్టీ కంటే అధికార పార్టీలో ఉండడమే బెటర్ అని అనుకుంటున్నారట. అందుకే జనసేన కండువా కప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారట. వైసీపీ అధికారం కోల్పోయినప్పటి నుంచి పార్టీ మారాలని ప్రయత్నాలు బిజీగా ఉన్నారట. విడుదల రజిని అందుకు ఇన్నాళు పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఆమె ప్రయత్నాలు వర్కౌట్ కాలేదని తెలుస్తోంది.మొదట్లో విడుదల రజిని బీజేపీలోకి వెళ్తారు అని ప్రచారం జరిగింది. ఇప్పుడు ఆమె జనసేన గూటికి చేరేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారని అంటున్నారు. అయితే, ఈ మధ్య బాలినేని శ్రీనివాస్ రెడ్డి జనసేనలో చేరడంతో విడుదల రజిని జంపింగ్ ఆశలు మళ్లీ చిగురించాయని తెలుస్తోంది. ఆయన ద్వారా జనసేన కండువా కప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారట. అయితే బాలినేని వైసీపీని వీడెందుకు ముందు విడుదల రజిని ఆయనతో సమావేశమయ్యారు.పార్టీ వీడియోద్దని కోరినట్లు ప్రచారం జరిగింది. అయితే, బాలినేని పార్టీ వీడుతారని విడుదల రజినీకి ముందే తెలుసని ఆయనతో పాటే జంప్ కావాలని భావించారని విడుదల రజనిని జాయిన్ చేసుకునేందుకు పవన్ సిద్ధంగా లేరని అంటున్నారు. బాలినేని చేరికకే అన్ని ఆలోచించారని చర్చ ఉంది. అందుకే విడుదల రజిని జాయిన్ చేసుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదని ఈ ప్రచారం జరుగుతోంది. అయినా జనసేనాని ఒప్పించేందుకు పెద్ద ప్రయత్నాలు చేస్తున్నారట విడుదల రజిని.గత ఎన్నికల్లో గుంటూరు నుంచి పోటీ చేసి ఓడిపోవడంతో పాటు రాజకీయ పరిస్థితులు అవినీతి ఆరోపణలతో జంపింగ్ సరైన నిర్ణయం అని భావిస్తున్నారట విడుదల రజిని. రజిని విషయంలో పవన్ అంత పాజిటివ్‌గా లేనట్టు చెప్తున్నారు జనసేన నేతలు. క్లీన్ ఇమేజ్ ఉన్న నేతలనే చేర్చుకుంటామని అంటున్నారట. రజనీపై ఉన్న అవినీతి ఆరోపణలు వివాదాలతో ఆమెను చేర్చుకోవడంపై అంతగా ఆసక్తి చూపడం లేదని అంటున్నారుసైబరాబాద్‌లో నాటిన మొక్కను సార్ అంటూ ఏపీ పాలిటిక్స్‌లో అడుగుపెట్టిన విడుదల రజిని వైసీపీలో చేరాక ఎమ్మెల్యేగా మంత్రిగా గుర్తింపు తెచ్చుకున్నారు. టీడీపీలో ఉండగా చంద్రబాబును పొగడ్తలతో ముంచేత్తిన రజిని వైసీపీలో కూడా జగన్‌పై అంతే స్థాయిలో వీరవిధేయత చాటుకునేవారు. ఈ క్రమంలో రెండున్నరేళ్లపాటు మంత్రిగా పనిచేసే అదృష్టాన్ని దక్కించుకున్నారు. గెలిచిన తొలిసారి మంత్రి అయిన రజిని ఎంత గుర్తింపు తెచ్చుకున్నారో అంతకుమించిన వివాదాల్లో చిక్కుకున్నారు.అవినీతి ఆరోపణలపై పోలీసు కేసులు నమోదు కావడంతో జనసేనలోకి జంప్ సేఫ్ జోన్ లోకి వెళ్లే ప్లాన్ చేస్తున్నారట. చిలకలూరిపేటలో జగనన్న కాలనీలకు సేకరించిన భూములకు చెందిన రైతుల నుంచి కోటి 16 లక్షల రూపాయలను కమిషన్ గా తీసుకున్నారని విడుదల రజనీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ భాగోతం బయటపడగానే సర్దుకున్న మాజీ మంత్రి రైతులకు ఆ మొత్తం తిరిగి ఇచ్చేసారని చెబుతున్నారు. దీంతో పోలీసు కేసు నుంచి తప్పించుకున్నారు రజిని.ఎన్నికల ముందు చిలకలూరిపేట టికెట్ ఇప్పిస్తాను అని అప్పటి వైసీపీ ఇన్చార్జి మల్లుల రాజేష్ నాయుడు నుంచి దాదాపు 6 కోట్లు తీసుకున్నారని ఆయన ఆరోపించారు. రాజేష్ కు కొంత మొత్తం తిరిగి ఇచ్చిన ఇంకా డబ్బు రాకపోవడంతో ఆయన చర్యలకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. రాజేష్ నాయుడు ఓవైపు వెంటాడుతూ ఉండగా మరో వైపు చిలకలూరిపేట స్టోన్ క్రషర్ల యజమానులు కొందరు మాజీ మంత్రి విడుదలపై ఏసీబీకి ఫిర్యాదు చేశారు. తమ క్రషర్లు నడపాలంటే ఐదు కోట్లు తనకు ఇవ్వాలని రజిని డిమాండ్ చేశారని లేదంటే 50 కోట్ల జరిమానా విధించేలా విజిలెన్స్ కేసులు నమోదు చేయిస్తానని బెదిరించాలని ఆరోపించారు.దీంతో ఈ కేసులో రజనీపై చర్యలకు రంగం సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీ అధికారంలో ఉండగా హల్చల్ చేసిన మాజీ మంత్రి విడుదల రజిని అవినీతి వ్యవహారాలతో డిఫెన్స్ లో పడిపోయారట. కేసులు అవినీతి ఆరోపణలు చుట్టుముట్టడంతో జంపింగ్ ఏ సరైన మార్గం అనుకుంటున్నారట. విడుదల రజిని ఎన్నాళ్ళని సైలెంట్‌గా ఉంటాం.

# తిరుమల ప్రక్షాళన అంత ఈజీయేనా

తిరుమల, నవంబర్ 1, తిరుమల తిరుపతి పాలక మండలి ఏర్పాటు ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది. 24 మందితో ధర్మకర్తల మండలి ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సగం మంది సొంత రాష్ట్రానికి చెందిన వారైతే మిగతా సగం ఇతర రాష్ట్రాల సభ్యులతో టీటీడీ పాలక మండలి ఏర్పాటైంది. ఎంతోమంది ఆశావాహులు మరెంతో మంది ప్రముఖులు టీటీడీ బోర్డు కు పోటీ పడ్డా ఎట్టకేలకు బీఆర్ నాయుడు చైర్మన్‌గా కూటమి సర్కార్ తిరుమల పాలక మండలిని నియమించింది. ఎన్నో సవాళ్లు మరెన్నో సమస్యలను చాలెంజ్‌గా టీటీడీ కొత్త పాలక మండలి ఏర్పాటు కాబోతోంది.. !తిరుమల తిరుపతి దేవస్థానం. రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు టాప్ ప్రియారిటీగా ఉన్న టీటీడీలో పాలన అత్యంత పారదర్శకంగా ఉండాలన్నదే లక్ష్యం. ఈ మేరకు సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే తిరుమలలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన చంద్రబాబు ఇప్పుడు టీటీడీకి నియమించిన కొత్త పాలకమండలి ఏ రకమైన సవాళ్లను, సమస్యలను ఎదుర్కోబోతోంది అన్నది ఇప్పుడు చర్చ.24 మందితో ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ప్రముఖ రంగాలకు చెందిన ప్రముఖులకు బోర్డులో స్థానం కల్పించింది. ఏపీ నుంచి చైర్మన్ తో పాటు 12 మంది, మరో 12 మందిని ఇతర రాష్ట్రాల నుంచి ఎంపిక చేసిన ఏపీ సర్కార్ బోర్డు సభ్యులుగా మహిళలకు కూడా పెద్ద పీట వేసింది. కూటమిలోని పక్షాలు, అంకితభావంతో పనిచేసిన నేతలకు ప్రియారిటి ఇచ్చిన సీఎం చంద్రబాబు సొంత జిల్లాకు చెందిన బిఆర్ నాయుడును టీటీడీ చైర్మన్ గా నియమించారు.టీటీడీ బోర్డులో జిల్లాకు మరింత ప్రాధాన్యం ఉంటుందని భావించిన కూటమి పార్టీల శ్రేణులు మిశ్రమ స్పందన కనిపిస్తుండగా ఆశావాహులకు మాత్రం టీటీడీ బోర్డు లో స్థానం దక్కకుండా పోయింది. చైర్మన్ తోపాటు చిత్తూరు తిరుపతికి చెందిన వారికి ముగ్గురికి స్థానం దక్కింది. అన్యూహంగా కుప్పం క్లస్టర్ ఇంచార్జ్ శాంతారామ్, మాజీ ఎంపీ పనబాక లక్ష్మికి బోర్డులో స్థానం కల్పించారు. గత ఐదేళ్లలో టీటీడీ తీసుకున్న వివాదాస్పద నిర్ణయాలు, అమలు చేసిన పథకాలు, చేసిన ఖర్చులు పై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్న సమయంలో కొత్త పాలకమండలి తీసుకునే నిర్ణయాలు మరింత కీలకం కానున్నాయి.గత ప్రభుత్వం తిరుమలలో చాలా అరాచకాలకు పాల్పడిందంటూ ఇప్పటికే ఆరోపణలు చేసిన కొత్త చైర్మన్ బిఆర్ నాయుడు తన ముందున్న లక్ష్యం ఏంటో స్పష్టం చేశారు. గత ఐదేళ్లుగా తిరుమలకే వెళ్లలేకపోయానన్న టీటీడీ బోర్డు కొత్త చైర్మన్ బిఆర్ నాయుడు తిరుమల పవిత్రతను కాపాడటమే లక్ష్యం అని తెలిపారు. భక్తులకు సంతృప్తికరమైన స్వామివారి దర్శనం కల్పించడంతోపాటు మెరుగైన వసతులు కల్పించడమే ప్రధాన లక్ష్యం కాబోతోంది.కొత్త పాలక మండలికి సాధారణ భక్తులే ప్రియారిటిగా మారబోతోంది. గత ప్రభుత్వంలో అత్యంత వివాదాస్పదంగా మారిన శ్రీవాణి ట్రస్ట్ వ్యవహారంపై కొత్త పాలక మండలి దృష్టి సారించబోతుంది. శ్రీవాణి ట్రస్ట్ రద్దు చేయాలన్న ఆలోచన లో కొత్త పాలక మండలి భక్తులకు గంటలోపే దర్శనం జరిగేలా ఎలాంటి విధానం అమలు చేయాలో దానిపై దృష్టి పెట్టే అవకాశం కనిపిస్తోంది. టైం స్లాట్ పద్ధతిని తీసుకురావడంతో పాటు త్వరితగతిన భక్తులకు స్వామివారి దర్శనం కల్పించేలా నిర్ణయాలు తీసుకోవాలని భావిస్తోంది. అలాగే, వీఐపీ దర్శనాలు, వాళ్ళు ఇచ్చే సిఫారసు లెటర్ల తోపాటు ఈ మధ్యకాలంలో దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసిన కల్తీ నెయ్యి వ్యవహారం కొత్త పాలకమండలికి సవాళ్లుగా మారబోతున్నాయి

# జగన్ తో జనం ఎక్కడ....

కడప, నవంబర్ 1, జగన్ పులివెందులలో ఉన్నారు.జగన్ చుట్టూ ఇప్పుడు ఎంపీ అవినాష్ రెడ్డి, డిప్యూటీ మాజీ సీఎం అంజాద్ బాషా, రాచమల్ల శివప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు వంటి వారు మాత్రవే కనిపిస్తున్నారు. జగన్ వస్తే జనం తండోపతండాలుగా వస్తారు. అందున పులివెందుల వచ్చారంటే ఈ స్థాయిలో వస్తారో తెలియంది కాదు.అయితే ఎందుకు అక్కడ పరిణామాలు మారిపోయాయి.ఇప్పుడు జగన్ వస్తే జనాలు పెద్దగా రావడం లేదు. వైసీపీ శ్రేణులు అయితే కామన్ గా వచ్చి పోతున్నారు. కానీ జిల్లా ప్రజలు మాత్రం పెద్దగా ఆసక్తి కనబరచడం లేదు.గత మూడు రోజులుగా జగన్ పులివెందులలో గడుపుతున్నారు.అయితే జనాలు పెద్దగా రాకపోవడంతో ఆయన గృహం వెలవెలబోతోంది. దీంతో జగన్ సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడం.. కనీసం ప్రతిపక్ష హోదా దక్కకపోవడంతో జగన్ ఫేమ్ గణనీయంగా పడిపోయింది.సొంత పార్టీ శ్రేణులు సైతం పార్టీకి భవిష్యత్తు ఉంటుందో లేదో నన్న ఆందోళనతో ఉన్నారు. ప్రజలు మరోసారి ఛాన్స్ ఇస్తారా?ఇవ్వరా? అన్న అనుమానం కూడా వెంటాడుతోంది. దీనికి తోడు రాజశేఖర్ రెడ్డి కుటుంబ ఆస్తి వివాదం తెరపైకి వచ్చింది.రోజుకో మలుపు తిరుగుతోంది.విజయమ్మ సైతం జగన్ వైఖరిని తప్పు పట్టేలా సంకేతాలు ఇచ్చారు.ఆ ప్రభావం కడప జిల్లా పై పడింది. అందుకే జగన్ పర్యటనను పెద్దగా జనాలు పట్టించుకోవడంలేదని తెలుస్తోంది.ప్రస్తుతం జగన్ పులివెందులలో ఉన్నారు.జగన్ చుట్టూ ఇప్పుడు ఎంపీ అవినాష్ రెడ్డి, డిప్యూటీ మాజీ సీఎం అంజాద్ బాషా, రాచమల్ల శివప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు వంటి వారు మాత్రమే కనిపిస్తున్నారు. వారు కొద్దిపాటి జనం తీసుకొచ్చి పరవాలేదనిపిస్తున్నారు. అయితే అలా వస్తున్న జనం కూడా ఎక్కువ సమయం అక్కడ ఉండడం లేదు. దీంతో జన సమీకరణ పై జగన్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. నేతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఐదేళ్లలో జిల్లా ప్రజలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు జగన్. వారి సమస్యలకు ఎటువంటి పరిష్కార మార్గం చూపలేదు. కేవలం సంక్షేమ పథకాలు ఇచ్చామన్న ధోరణితో ఉండేవారు. వైసిపి ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని సైతం పట్టించుకున్న దాఖలాలు లేవు. ఆ ప్రభావం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. ఓడిపోయిన తర్వాత ప్రజా దర్బార్ నిర్వహించిన ప్రజలు ముఖం చాటేశారు. ఇప్పుడు సమస్యలను విన్నవించినా ఏం చేస్తారని.. పరిష్కార మార్గం ఎలా చూపిస్తారని ఎక్కువమంది ప్రజలు పెద్దగా ఇంట్రెస్ట్ చూపించడం లేదు. ఇక ద్వితీయ శ్రేణి నాయకత్వం సైతం జగన్ ను చూసేందుకు పెద్దగా ముందుకు రావడం లేదు. ఇప్పుడు వెళ్లిన వేస్ట్ అన్నభావనతో వారు ఉన్నారు. మొత్తానికైతే జగన్ కు జనాకర్షణ తగ్గింది. అది కూడా పులివెందులలోనే కావడం విశేషం.

# పొగాకు కలప దగ్ధం

## కౌలు రైతుకు పది లక్షలు నష్టం

ఏలూరుఏలూరు జిల్లా లింగపాలెం మండలం లింగపాలెం గ్రామంలో కవులు రైతు మట్టా రామారావుకి 10 లక్షల నష్టం వాటిల్లింది. బాధితుడు మట్టా రామారావు తెలిపిన వివరాలు ఈలా ఉన్నాయి 25 ఎకరాల్లో సాగు చేసేందుకు నాటు పొగాకు నారుమళ్లు కౌలు రైతు మట్టా రామారావు సిద్ధం చేశారు. నాటు పొగాకు సాగుకు అవసరమైన కలపను సిద్ధం చేసుకున్నారు కలపను రెండు ప్రాంతాల్లో గుట్టలుగా ఏర్పాటు చేసుకున్నారు మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పొగాకు కలపను దగ్ధం చేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు ధర్మాజీగూడెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు బుధవారం ఉదయం రామారావు పొలానికి 25 ఎకరాల్లో సాగు చేసేందుకు సిద్ధంగా ఉంచిన పొగాకు నారుమల్లు మాడిపోయి కనిపించాయి రాత్రి సమయంలో దుండగులు నారుమళ్లపై కలుపుమందు పిచికారి చేసి ఉంటారని అలాగే కలపను దగ్ధం చేశారని మట్ట రామారావు పేర్కొన్నారు.

# గన్ మిస్ ఫైర్..జవాన్ కు గాయాలు

అనంతపురం,అనంతపురం జిల్లా కలెక్టరేట్ లో ఘోరం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున గన్ క్లీన్ చేస్తుండగా మిస్ ఫైర్ అయ్యి ఏఆర్ కానిస్టేబుల్ సుబ్బరాజుకు గాయాలయ్యాయి. దీంతో అప్రమత్తమైన సిబ్బంది అతన్ని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సుబ్బరాజు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# కాల్దారిలో పెన్షన్ పంపిణీలో పాల్గోన్న మంత్రి దుర్గేష్

నిడదవోలు,నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం కాల్దారి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పాల్గోన్నారు. మంత్రి మాట్లాడుతూ ప్రజల సామాజిక భద్రతే కూటమి ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ డబ్బును పంపిణీ చేసారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు.. ఇలా లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని మంత్రి అన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా పెన్షన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యం. పేదల కళ్లలో ఆనందం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు తదితరులు పాల్గోన్నారు.

# పోలీస్ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ దుర్మరణం


తిరుపతి,తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం చంద్రగిరి హైవేలో చెర్లోపల్లి క్రాస్ రోడ్ వద్ద ఈచర్ వాహనం రాంగ్ రూట్ లో వచ్చి స్కూటర్ మీద వస్తున్న హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణను ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మరణించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి పరిశీలిస్తున్నారు. మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ సొంతూరు పనభాకం,ఆరిగలవారిపల్లి. ప్రస్తుతం యల్.యస్నగర్ లో నివాసం ఉంటూ రేణిగుంట పోలీస్ స్టేషన్ లో విదులు నిర్వహిస్తున్నాడు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి...



విభారే న్యూస్ నందికొట్కూరు ....:విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే.పాఠశా ల దశ నుంచి విద్యార్థులు కష్టపడి చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని చైతన్య పాఠశాలల ఏజీఎం సురేష్ సార్‌గారు విద్యార్థులకుచెప్పారు. స్థానిక నందికొట్కూరు లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న 16 మంది విద్యార్థులు నాసా ప్రవేశానికి ఎంపికయ్యారు పాఠశాల ప్రిన్సిపల్ దీపఆధ్వర్యంలో విద్యార్థులకుఅభినందన కార్యక్రమంనిర్వహించారుఈకార్యక్రమానికి చైతన్య పాఠశాలల ఏజీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అంతరిక్ష పరిశోధనా రంగం లో విజ్ఞాన అభివృద్ధి సాధించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని నాసా ప్రవేశానికి చైతన్య విద్యార్థులు ఎంపిక కావడం సంతోషంగా ఉందని, ఎంపికైన విద్యార్థులకు టీ షర్టు బ్యాడ్జీలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కోటయ్య చౌదరి ,కోఆర్డినేటర్ రమణయ్య, డీన్ ఉమామహేశ్వరరావు, ఏవో గోపాల్ రెడ్డి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అహోబిలంలో ఘనంగా స్వాతి వేడుకలు





విభారె న్యూస్ నవంబర్ 01 ఆళ్లగడ్డ ప్రతినిధి :- ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. నల్లమల అరణ్యంలో వెలసిన నవనరసింహులకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తెల్లవారుజామున నుండే నవనారసింహులను దర్శించుకునేందుకు కాలినడకన తరలి వెళ్లారు. జ్వాలా,అహోబిల, మాలోల క్రోడా, కారంజ భార్గవ, యోగానంద, చిత్రపట,పావన నరసింహస్వాములను దర్శించుకున్నారు. కాలినడకన స్వామి దర్శించుకునే భక్తుల కోసం పావన వరాహ అహోబిల యోగానం ద తదితర క్షేత్రాలలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా దిగువ అహోబిల అద్దాల మండపంలో ఉత్సవ మూర్తులైన శ్రీ ప్రహల్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలచార్యులు, అర్చక బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అందరం స్వామి వాళ్ళ ఎదుట సుదర్శన హోమం వేదమంత్రాలు మధ్య నిర్వహించారు. హోమం లో పాల్గొన్న భక్తులందరికీ కాటుకను, హోమరక్షలను అందజేశా రు. ఈ స్వాతి వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### స్వామి వారి జన్మ నక్షత్రం భక్తులకు తీర్థ ప్రసాదాలు

--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 01-పట్టణంలోని తెలుగు పేటలో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మి నరసింహస్వామి , స్వాతి నక్షత్రం నవంబర్ 1వ తేదీన శు క్రవారం నాడు స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం పురస్కరించుకుని ఆలయం లో అర్చకులు స్వామి వారి కి పంచామృత అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అభిషేకం తదుపరి స్వామి వారిని వస్త్రా లు, పూలమాలలతో అలంకరించి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది . భక్తులు స్వామి వారి అభిషేక కార్యక్రమం లో పాల్గొని, వీక్షించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.



## నాసా ప్రవేశానికి శ్రీ చైతన్య విద్యార్థులు ఎంపిక



విభారేన్యూస్ కర్నూల్...........:విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే పాఠశాల దశ నుంచి విద్యార్థులు కష్టపడి చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని చైతన్య పాఠశాలల ఏజీఎం సురేష్ సార్ గారు విద్యార్థులకుచెప్పారు. స్థానిక శ్రీరామ్ నగర్లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న 24 మంది విద్యార్థులు నాసా ప్రవేశానికి ఎంపికయ్యారు పాఠశాల ప్రిన్సిపల్ అన్నపూర్ణమ్మ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి చైతన్య పాఠశాలల ఏజీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అంతరిక్ష పరిశోధనా రంగంలో విజ్ఞాన అభివృద్ధి సాధించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని నాసా ప్రవేశానికి చైతన్య విద్యార్థులు ఎంపిక కావడం సంతోషంగా ఉందని, ఎంపికైన విద్యార్థులకు టీ షర్టు బ్యాడ్జీలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిధులుగాహాజరయ్యారుఈ కార్యక్రమంలో,కో ఆర్డినేటర్ రమణ, డీన్ లోకేశ్వరెడ్డి, నాసా ఇంచార్జి లావణ్య ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా దీపావళి సంబరాలు





విభారే న్యూస్. నవంబర్ 1.. కర్నూల్ ప్రతినిధి కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దీపావళి వేడుకలు ఘనంగా జరిగినవి. గురువారం సాయంకాలం దీపావళి పండుగ సందర్భంగా మహిళా కాంగ్రెస్ మహిళలు పార్టీ కార్యాలయం ఆవరణలో రంగురంగుల ముగ్గులు వేసి కార్యాలయాన్ని శోభాయ మానంగా తీర్చిదిద్దారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి మురళి కృష్ణ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతో చరిత్ర, ఎంతోమంది ముఖ్య మంత్రులను అందించిన ఘనత జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి దక్కుతుందని ఎంతోమంది కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత పార్టీ కార్యాలయానికి దక్కుతుందని పార్టీ కార్యాలయంలో ఇలాంటి వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉ oదని మురళీకృష్ణ గారు అభిప్రాయపడ్డారు. అలాగే దీపావళి పండుగ సందర్భంగా ప్రతి ఇంట ఆనందాల దీపాలు వెలగాలని, వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని, చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవ శక్తి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి పండుగ అని దీపావళి సందర్భంగా తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని ప్రజలందరి జీవితాలు శోభాయ మానంగా వెలుగొందాలని ప్రతి ఇంట ఆనంద కాంతులు నింపాలని మురళీకృష్ణ గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు నగర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష కాంగ్రెస్ నాయకులు ఎన్సీ బజార్ అన్న షేక్ రియాజుద్దీన్ షేక్ ఖాజా హుస్సేన్ ఎస్ ప్రమీల ఏ వెంకట సుజాత సాంబశివుడు సయ్యద్ నవీద్ అమనుల్ల అబ్దుల్ హై ఎం సుంకన్న, అక్బర్, ఆర్ ప్రతాప్ ఎల్లోజి మహిళా కాంగ్రెస్ కరుణమ్మ, సావిత్రి, అయ్యమ్మ, పద్మావతి మొదలగువారు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దీపావళి దీపం పథకం-లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 01 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దీపం 2.0 పథకం ద్వారా జిల్లాలో అర్హులైన మహిళలందరికీ ఉ చిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ ఆవరణంలో దీపం 2.0 పథకాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ సి విష్ణుచరణ్, డీఎస్ఓ వెంకట్రాముడు, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద మహిళలందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి ఆర్థిక సంవత్సరం మార్చి నుండి ఫిబ్రవరి వరకు నాలుగు మాసాలకు ఒకటి చొప్పున మూడు సిలిండర్లను పంపిణీ చెయ్యనున్నట్లు మంత్రి తెలిపారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు దీపం పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారన్నారు. హిందుస్థాన్ పెట్రోలియం కంపెనీకి సంబంధించిన హరిహర, శివశక్తి, వినాయక, శ్రీరామ నాలుగు ఏజెన్సీలు, భారత్, ఐఓవి గ్యాస్ ఏజెన్సీల వద్ద సిలిండర్ బుక్ చేసుకున్న లబ్ధిదారులకు వెంటనే సిలిండర్లను పంపిణీ చేయాలని ఏజెన్సీలకు మంత్రి సూచించారు. ప్రభుత్వం ప్రవేశం పెట్టిన సంక్షేమ పథకాలన్నీ పేద ప్రజలందరూ చక్కగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద పేద లబ్ధిదారులందరికీ ప్రతి నెల 4,000 రూపాయలు చొప్పున ఉదయం 6 గంటల్లో నుండే పంపిణీ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. మాట ఇచ్చిన విధంగా అన్న క్యాంటీన్లను ప్రారంభించి ఐదు రూపాయలకే రుచికరమైన మంచి భోజనాన్ని అందిస్తున్నామన్నారు. త్వరలో ఆర్టీసీ ఉచిత బస్సులు కూడా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామ న్నారు. శ్రీనివాస నగర్ నుండి సంజీవనగర్ వరకు సిసి రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ను సూచించారు. జిల్లా కేంద్రమైన నంద్యాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ప్రభుత్వ స్థలాలు విక్రయాలు జరగకుండా నియంత్రించడంతో పాటు మున్సిపాలిటీకి రావాల్సిన పన్నులన్నింటిని వసూలు చేసి పట్టణ సుందరీకరణకు వినియోగించాల న్నారు. నంద్యాల తాసిల్దార్ ప్రియదర్శిని, ఎంపీడీవో సుగుణశ్రీ, కౌన్సిలర్ తమీమ్ తదితరులు ప్రసంగిం చారు. అనంతరం లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు.

## తొగర్చేడు లో "నందికి వందనం"



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 01-"నంది" కేంద్రంగా, నవ నందుల నిలయంగా నంద్యాల ప్రాంతం కొనసాగడం ఈ ప్రాంత సామాజిక, సాంస్కృతిక ఔన్యత్యానికి తార్కాణమని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తెలిపారు.నంద్యాల కేంద్రంగా పనిచేస్తున్న కొన్ని సాంస్కృతిక సంస్థలు మన ప్రాంత విశిష్టతను ప్రపంచం ముందుంచే లక్ష్యంతో "నందికి వందనం" అనే కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించాయి. ఈ నేపథ్యంలో రాయలసీమలోని పలు ప్రాంతాలలో సాంప్రదాయంగా కొనసాగుతున్న సాంస్కృతిక, సామాజిక అంశాలను సమాజం ముందుంచే కార్యక్రమాలకు తొలి అడుగుగా "నందికి వందనం" కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి నిర్ణయించిందని బొజ్జా ప్రకటించారు.ఈ నిర్ణయాన్ని అమలుపరిచే దిశగా గురువారం నాడు పాణ్యం మండలం తొగర్చేడు గ్రామంలో "నందికి వందనం" ప్రదర్శన డెమో కార్యక్రమం రాయలసీమ సాగునీటి సాధనా సమితి ఆధ్వర్యం లో గ్రామ కమిటీ నాయకులు ఏరువ రామచంద్రారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ఏరువ రామిరెడ్డి, మరియు రైతులు,మహిళలు పాల్గొన్నారు. బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూమన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ రైతాంగం సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతున్న నందులను(వృషభ రాజులు) గౌరవిస్తూ ఈ సంవత్సరం కార్తీక మాసం మొదటి సోమవారం అంటే నవంబర్ 4,, 2024 న నంద్యాల జిల్లా వ్యాప్తంగా రైతాంగం "నందికి వందనం" కార్యక్రమం చేపట్టి" మన ప్రాంత విశిష్టతను సగౌరవంగా బొజ్జా ప్రకటించారు.

## పింఛన్ల పంపిణీ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 01-పట్టణంలోని బొమ్మల సత్రం యందు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పింఛన్లు పంపిణీ చేసారు. పింఛన్ లబ్ధిదారుల ఇళ్ల దగ్గర కు స్వయంగా వెళ్లి పింఛన్ల మొత్తాలను కమిషనర్ నిరంజన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపరైజర్ మురళీధర్. లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ఆనంద సాయి నియామకంపై సీఎం కు కృతజ్ఞతలు



విభారె న్యూస్ నవంబర్ 02 ఆళ్లగడ్డ ప్రతినిధి :- తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్త మండలి సభ్యులుగా తెలంగాణలోని యాదాద్రి దేవాలయ రూపకర్త ప్రముఖ ఆర్కిటెక్చర్ బురగపు ఆనంద్ సాయి విశ్వకర్మ నియామకంపై ఆళ్లగడ్డ విశ్వబ్రాహ్మణ సంఘం హర్షం వ్యక్తం చేసింది. బిసి విశ్వబ్రాహ్మణ సాధికార సమితి నియోజకవర్గం కన్వీనర్ రామాచారి విశ్వకర్మ శుక్రవారం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించడంపై కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ బీసీలకు విశ్వబ్రాహ్మణులకు సముచితస్థానం కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం లో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్ణకార కార్పొరేషన్ కు విశ్వబ్రాహ్మణులనే కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలని డిమాండ్ చేశారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190